ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -313 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 1 అక్టోబర్ 2025

# ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

## : నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



- గత ప్రభుత్వం ట్రూ అప్ బాదితే, మేం ట్రూ డౌన్‌తో తగ్గిస్తున్నామన్న చంద్రబాబు
- విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నిర్వహణపై వివరించాలన్న సీఎం
- ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీ
- సూపర్ సిక్స్ ను ప్రజలు ఓన్ చేసుకునేలా చూడాలని సూచన
- కూటమి పార్టీలు మరింత బలపడాలని నేతలకు పిలుపు

అమరావతి, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమర్థ, అసమర్థ పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై మాట్లాడారు. మిగతా 2లో...



# పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

ఢిల్లీ **సెప్టెంబర్30ఆంధ్రప్రగతి** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మిగతా 2లో...

# దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

## విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

## కియా ప్రతినధులతో మంత్రుల బృందం భేటీ

అమరావతి, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారుమిగతా 2లో...



# ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్


2లో.

- ఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డు సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరు
- ఏపీలో ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- అవసరమైన భూమి, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ
- సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తామని వెల్లడి

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

## ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

## హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు


2లో.

# దేశం గర్వపడేలా ఆడావు

## తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

## సీఎంకు బ్యాట్‌ను బహుకరించిన క్రికెటర్

హైదరాబాద్, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**
ఆసియా కప్ 2025 ఫైనల్లో వీరోచిత ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందించిన తెలుగు తేజం తిలక్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తిలక్ వర్మ, కోచ్ సలామ్ బయాచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసిన సీఎం తిలక్ వర్మను సత్కరించారు. క్రికెట్ బ్యాట్, తన జెర్సీ సహా క్యాప్‌ను ముఖ్యమంత్రికి తిలక్ వర్మ బహుకరించాడు. తిలక్ వర్మ బహుకరించిన బ్యాట్‌తో రేవంత్ రెడ్డి తన కార్యాలయంలోనే షాడో బ్యాటింగ్ చేసి అలరించారు. మిగతా 2లో...



# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ


2లో.

# త్వరలోనే నిజానిజాలు

## నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవద్దు

- : టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో
- ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన
- త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి


2లో.

# గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

- గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్
- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ
- హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల
- తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక
- గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ
- ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు


2లో.

# త్వరలోనే నిజానిజాలు

చెన్నై: **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

## ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం 'ట్రూ అప్' ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం 'ట్రూ డౌన్' పేరుతో ఛార్జీలను తగ్గిస్తోందని చంద్రబాబు తెలిపారు. పీక్ అవర్స్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించడం వల్లే తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. సౌర, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర ఇంధన వనరులపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు.

పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు. ఈ తేడాను ప్రజలు గమనించేలా చేయాలన్నారు."సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి, వారు ఈ పథకాలను ఓన్ చేసుకునేలా చూడాలి. పార్టీ నేతలు, కార్యకర్తల వ్యవహార శైలి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి," అని చంద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు అందించే పథకం వంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వైపు నిలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, కూటమికి లభించిన అద్భుత విజయాన్ని నిలబెట్టుకుంటూ పార్టీలను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

## దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

.(మొదటి పేజీ తరువాయి)

సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

## చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

### 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం

అమరావతి **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల పక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

ఢిల్లీ **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.

**హమాస్‌కు ట్రంప్, నెతన్యాహు హెచ్చరిక**

ఈ ప్రణాళికను హమాస్ అంగీకరిస్తే యుద్ధం ముగిసి, బందీలు విడుదలవుతారని ట్రంప్ తెలిపారు. "హమాస్ ఈ ఒప్పందాన్ని చేసుకోవాలని కోరుకుంటున్నట్టు నాకు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరిస్తే, వారిని అంతం చేసేందుకు ఇజ్రాయెల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా పునరుద్ఘాటించారు. తమ యుద్ధ లక్ష్యాలను సాధించేలా ఈ ప్లాన్ ఉందని, హమాస్ ఒప్పుకోకపోతే పని పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### పూర్వోదయ పథకం కింద

# ఏపీకి నిధులు కేటాయించండి

ఢిలీ **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం






కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్

ఢిల్లీ **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్... ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. ఏపీలో ఎయిర్ బస్ సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని లోకేశ్ వెల్లడించారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్ పోర్టులు,



పోర్టులతో అనుసంధానంపై వారికి భరోసా ఇచ్చారు. వేగవంతమైన అనుమతులతో సహా అన్ని




సదుపాయాలను సింగిల్ విండో ద్వారా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్ బస్ కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా హాజరయ్యారు.

# దేశం గర్వపడేలా ఆడావు

(మొదటి పేజీ తరువాయి)

ఆసియా కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశం గర్వపడే ఇన్నింగ్స్ ఆడావని తిలక్ వర్మను రేవంత్ రెడ్డి అభినందించారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ శివసేనా రెడ్డి, శాట్జ్ ఎండీ సోనిబాలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్రీడాభివృద్దిలో భాగం కావాలి**

ఆసియా కప్ ఫైనల్లో ఎంతో ఒత్తిడిలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తిలక్ వర్మ.. ఛేదనలో ఒత్తిడిని జయిస్తూ సాధించిన ఇన్నింగ్స్ విశేషాలను సీఎం రేవంత్ రెడ్డితో పంచుకున్నాడు. తెలంగాణ క్రీడాభివృద్దిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా తిలక్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ' తెలంగాణను దేశంలో నం.1 స్పోర్ట్స్ హబ్‌గా రూపుదిద్దాలి. అందుకు ఇప్పటికే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశాం. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనల చేయటంతో పాటు ఆలోచనలను స్పోర్ట్స్ హబ్‌తో పంచుకోవాలి. క్రీడాశాఖ మంత్రి శ్రీహరి మాజీ రంజీ క్రికెటర్. శాట్జ్ చైర్మెన్ యువజన నాయకుడు, ఔత్సాహిక క్రీడాకారుడు. స్పోర్ట్స్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు యంగ్ టీమ్ పట్టుదలతో పని చేస్తోంది. ఈ ప్రయాణంలో నువ్వు కూడా భాగం కావాలి' అని తిలక్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఎన్నికల కోడ్ ఉందని..!**

భారత జట్టు ఆసియా కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతితో పాటు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ప్రకటిస్తుందని అందరూ అనుకున్నారు. స్థానిక



సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో నగదు ప్రోత్సాహకం, ప్రభుత్వ ఉద్యోగంపై ఎటువంటి ప్రకటన చేయలేదని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత తిలక్ వర్మకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**

**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

హైదరాబాద్ **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు



పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## గ్రామ ,వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం.

### నంద్యాల వార్డు సెక్రటరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన నంద్యాల వార్డు సెక్రటరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ మీరు చెప్పిన అంశాలన్నీ సంబంధిత శాఖ వారికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి, నరేంద్ర, పద్మావతి, శ్రీలక్ష్మి , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేత.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీలన వర్గాల ప్రజలు మెడికల్ విద్యను దూరం చేసేందుకు చేస్తున్న కుటిల రాజకీయ కుట్రలో భాగంగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ విభాగం నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటు చేయడిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేస్తూ చంద్రబాబు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంచి మనస్సు ప్రసాదించాలని కోరుతూ వినతి వ్రతం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యోబు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, నంద్యాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, బనగానపల్లె ఎస్సీ సెల్ అధ్యక్షుడు సత్యం, డోన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీశైలం అధ్యక్షుడు జయపాల్, ఆళగడ్డ అధ్యక్షుడు వెంకటన్న, నందికోట్కూరు అధ్యక్షుడు పుల్లయ్య, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మునయ్య, మాణిక్యం రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నేతలు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెడికల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి తొలిదశలో 5మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, అలాగే 2మెడికల్ కళాశాలను పూర్తి చేశారని, ఇంకా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అయితే నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాల్సింది పోయి రాష్ట్ర ముఖ్యమంత్రి దురుద్దేశంతో కుటిల బుద్దితో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. పేదలకు ఇంగ్లీష్ విద్య అందకూడదని నాడు కుట్రలు పన్నాడని, నేడు మెడికల్ విద్య అందకుండా చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెన్నక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేద, బడుగు బలహీన వార్తలకు అండగా నిలబడతామని తెలిపారు.

# అమ్మవారి దయ అందరిపై ఉండాలి.

### విగ్రహ దాత: మహేశ్వర్ రెడ్డి సుబ్బమ్మ దంపతులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** నంద్యాల జిల్లా, నంద్యాల పట్టణంలోని, విశ్వ నగర్ కాలనీలోని సాయిబాబా గుడి ఆవరణం నందు దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిమను ప్రతిష్టించడం జరిగినది. ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అవతారంలో కమిటీ పెద్దలతో, భక్తులతో పూజలు అందుకుంటూ కొలువుతీరినది. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి రైతులకి పంటలు బాగా పండాలని, వ్యాపారస్తులు సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్క హిందువు హిందు ధర్మాన్ని పాటించాలని అన్నారు. ప్రతి ఒక్క హిందువు చత్రపతి శివాజీ చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు. అమ్మవారికి కమిటీ పెద్దలు, భక్తాదులు అందరూ నియమ పద్ధతులతో చల్లని తల్లికి పూజలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం భక్తాదులందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. భక్తాదులందరు విరివిగా పాల్గొని భోజనాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** నంద్యాల పట్టణంలో ఆర్టీసీ బస్సు స్టాండ్ ఎదురుగా ఉన్న మస్జీద్ ఏ ఖాన్ ఖా నూతన కమిటీ సభ్యులు నంద్యాల 39 వార్డు టిడిపి ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మస్జీద్ అభివృద్ధి, పరిశుభ్రత, ముస్లిం సోదరులకు వసతుల కల్పన తదితర కార్యక్రమాలను నూతన కమిటీ సమర్థవంతంగా నిర్వహిస్తూ మస్జీద్ ద్వారా ముస్లిం సమాజానికి మంచి సేవలందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ముస్లిం సంక్షేమం కొరకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాన్ ఖా మస్జీద్ కమిటీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మహ్మద్ ఇసాక్, అప్సర్ భాష, కార్యదర్శి ఇస్మాయిల్ అలీ,జాయింట్ కార్యదర్శి హీదాయతుల్లా కోశాధికారి జాకీర్, కమిటీ సభ్యులు షబ్బీర్, ఖుర్షిద్,మహ్మద్ రఫీ, ఇబ్రహీం, అబ్దుల్ గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేషాల పోటీలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** నంద్యాలలో స్మార్ట్ సిటీ వారు అక్టోబర్ 11వ తేదీ రాత్రి 9 గంటలకు స్థానిక పద్మావతి నగర్ లో గల ఇండోర్ స్టేడియం నందు నిర్వహించే దసరా వేషాల పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ లను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దసరా వేషాలకు సహకరించిన గంగిశెట్టి దీపక్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు మూడవ బహుమతిగా 20వేల రూపాయలు మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి టీంకు 10 వేల ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నంద్యాల, నంద్యాల చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 వార్డు టిడిపి ఇంచార్జ్ ఉప్పరి సుబ్రహ్మణ్యం (సుబ్రి), స్మార్ట్ సిటీ సభ్యులు బంటీ, ప్రదీప్ రెడ్డి , అడ్వకేట్ గంగిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఘన సన్మానం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల సెప్టెంబర్ 30:** రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సభ్యులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఘన సన్మానం సిరివెళ్ల సీనియర్ రాజకీయ నాయకులు మాజీ ఎంపీపీ మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి దక్కింది శ్రీకాంత్ రెడ్డి సిన్సియారిటీ సీనియారిటీ పార్టీ పట్ల అంకిత భావం తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ కనీస వేతనాల బోర్డు సభ్యులుగా ఎన్నుకున్నందుకు మోత్కులపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత నాగార్జున రెడ్డి, మురళి, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితం కావాలని నాగార్జున రెడ్డి, మురళి కోరారు.

## వైసీపీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ఆవిష్కరణ.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల సెప్టెంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అల్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం డిజిటల్ బుక్ యాప్ ను ఆవిష్కరించినట్లు నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం పేర్కొన్నారు.

మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రముఖులు నాయకులు, కార్యకర్తలతో కలిసి బసాపురం అబ్దుల్ సలాం డిజిటల్ బుక్ యాప్ పోస్టర్ లనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ డిజిటల్ బుక్' యాప్ వైసీపీ కార్యకర్తలకు నాయకులకు వివిధ పార్టీ శ్రేణులకు అన్యాయం దౌర్జన్యం దురాగతాలు ఎదురైనప్పుడు డిజిటల్ బుక్ యాప్ లో నమోదు చేస్తే తరువాత చట్ట పరిధిలో జరగాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందన్నరు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

రెడ్ బుక్కు దీటుగా డిజిటల్ బుక్ పని చేస్తుందన్నారు. డిజిటల్ బుక్ ద్వారా వైఎస్ జగన్ మరియు గంగుల కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు జరిగితే వాటి ఫొటోలు, దాడి జరిగిన సంఘటనలు డిజిటల్ బుక్లో అప్లోడ్ చేసి లోకేషన్ షేర్ చేయాలని అబ్దుల్ సలాం సూచించారు.

## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో కర్నూల్ అడిషనల్ జడ్జి పూజలు..!

### -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్.కొత్తూరు సెప్టెంబర్ 30:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు అడిషనల్ సెక్షన్ జడ్జి కమలాదేవి కుటుంబ సభ్యులు మంగళవారం పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, కృష్ణయ్య స్వామి సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మండపం నందు పూలమాలలు, శాలువాలు, శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి ప్రసాదము వితరణ జేశారు. అదేవిధంగా డోన్ డివిజన్ ఎలక్ట్రికల్ డిఈఈ జి.కమలాకర్ రావు, బేతంచర్ల ఏడిఈ మధుసూదన్ రెడ్డి, పంచాయతీరాజ్ అనంతపురం రీజినల్ డైరెక్టర్ నాగరాజు పూజ నిర్వహించుకున్నారు.

# భారత్ బంద్ కు పెరుగుతున్న ఆదరణ, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోన్న ప్రజా సంఘాలు.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 30:** వచ్చేనెల మూడవ తేదీన ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు నిర్వహిస్తున్నా భారత్ బంద్ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, కుల సంఘాలు హక్కుల సంఘాలు మరియు పుర ప్రముఖుల మద్దతు పెరుగుతోంది.

మంగళ వారం ఆళ్లగడ్డ పట్టణంలోని జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో వచ్చే నెల మూడవ తేదీ శుక్రవారం నాడు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు చేయనున్న భారత్ బంద్ కు జాయింట్ యాక్షన్ కమిటీ తో పాటుగా మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం మరియు హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ సంఘం కూడా మద్దతు ప్రకటిస్తోందని సంఘం అధ్యక్షుడు పెన్నెం సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం నాయకులు పల్లోలి ఓబులేసు,గుర్రం సామేలు, యేసు, పాల సుజాత, కరుణాకర్, శాశవళి, న్యాయ వాది గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నియామకం.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 30:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసి కొత్త సభ్యులను నియమించింది. ఈ సందర్భంగా మన ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారిని కూడా ఈ సలహా మండలి సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నియామకంపై శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తూ మాట్లాడుతూ..“నా మీద ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారికి తగిన కనీస వేతనాలు లభించేలా కృషి చేస్తాను. ఈ సలహా మండలి ద్వారా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యల్లో భాగస్వామిగా ఉండడం గౌరవంగా భావిస్తున్నాను” అని తెలిపారు. గమనించదగ్గ విషయం ఏమంటే, ఈ కనీస వేతనాల సలహా మండలి రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు తగిన కనీస వేతనాలను నిర్ణయించడంలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడం ప్రధాన ఉద్దేశ్యంగా పనిచేస్తుంది.

# గాయత్రి దేవి కి ప్రత్యేక పూజలు తాతిరెడ్డి తులసి రెడ్డి.

## స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:** నంద్యాల పట్టణంలోని ఉప్పరిపేట చెందిన గిరి, ప్రభాకర్ రెడ్డి ,అపర్ణ, కంబగిరి కళ్యాణ్, ఆహ్వానం మేరకు కాలనీలో వెలసిన శ్రీ గాయత్రి దేవి మండపం నందు దసరా నవరాత్రులలో భాగంగా గాయత్రి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం తనయుడు తాతిరెడ్డి మనీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజల నిర్వహించారు, 9వ రోజు సందర్భంగా దసరా నవరాత్రులలో భాగంగా గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన మండపం నందు అర్చకులు గాయత్రి అమ్మవారి పంచామృత, అభిషేకం తాతిరెడ్డి తులసి రెడ్డి కి అందజేశారు,ఈ కార్యక్రమంలో స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాటి రెడ్డి తులసి రెడ్డి,జనసేన నాయకులు దండు మురళి కృష్ణ, మరాచు గురు బాబు,దినేష్ ,అనిల్, గిరి, ప్రభాకర్ రెడ్డి , అపర్ణ, కంబగిరి కళ్యాణ్, తదితరులు పాల్గొని గాయత్రీ దేవిని దర్శించుకున్నారు.

# రక్తదానం పై అవగాహణ అవసరం.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.



పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 30:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం ను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపుకుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ పద్ధతి ప్రారంభమయింది. ఈ రోజున ప్రత్యేకంగా రక్తదానంపై కొన్ని కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు రక్తదానం యొక్క ఆవశ్యకత గురించి తెలియచేస్తూ వారు రక్తదానం చేసేలా ప్రజలలో చైతన్యం కలిగించడం మరియు రక్త దాతలను అభినందించడమే జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. రక్తదానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు, జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో వివిధ కార్యక్రమాలు, అవగాహణ కార్యక్రమాలు, శిబిరాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి దేశవ్యాప్తంగా ప్రజలకు అవగాహణ కల్పిస్తారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.ఆరోగ్యకరమైన వ్యక్తి అయినప్పటికీ రక్తదానం చేయడానికి ఆసక్తి లేని వ్యక్తులను ప్రోత్సహించడం స్వచ్ఛంద రక్తదాన ప్రచారం పట్ల సామాన్య ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలను భయం మరియు అపోహలను తొలగించడానికి ఈ రోజును గొప్ప స్థాయిలో జరుపుకోవడం అవసరం. దేశంలోని స్వచ్ఛంద సంస్థలు,విద్యార్థులు,యువకులు, కళాశాలలు, సంస్థలు, క్లబ్‌లు,ఎన్‌జీవోలు మొదలైనవాటిని ప్రోత్సహించేందుకు అవగాహణ కార్యక్రమాలను నిర్వహిస్తారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా.

**రాష్ట్ర మైనారిటీ శాఖ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కు వినతి పత్రం.**

**మంత్రి ఫరూక్ చొరవతో సాయంత్రం లోపు వేతనాలు వేస్తామన్న కాంట్రాక్టర్.**

**మంత్రి ఫరుక్ కు ధన్యవాదాలు తెలిపిన శానిటేషన్ కార్మికులు.**



**ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:**
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల పెండింగ్ మూడు నెలల పెండింగ్ విత్తనాలు ఇవ్వాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాదు లు పాల్గొని మాట్లాడుతూ శానిటేషన్ కాంట్రాక్టర్ అదిగో అప్పుడిస్తాం ఇదిగో ఎప్పుడు ఇస్తామని మూడు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, ఈ వేతనాలు ఇవ్వమని అడుగుతుంటే బెదిరింపులకు దిగుతున్నారని, అలాగే ఈ రోజుతో టెండర్ మారి కొత్త కాంట్రాక్టర్లు వచ్చారని టెండర్లు మారినందువల్ల వేతనాలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే మూడు నెలల నుండి ఇప్పుడు ఇస్తాం. అప్పుడు ఇస్తామని తప్పుడు మాటలు చెప్పి మూడు నెలల కాలం గడిపారని రేపటి నుంచి కొత్త కాంట్రాక్టర్ వస్తే పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ నాటకాలు ఆడుతున్నాడని మూడు నెలల వేతనాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇంటీ బాడుగ లు కడతారు పిల్లల స్కూల్ ఫీజులు ఏ రకంగా కడతారు ఏ రకంగా తిండి తింటారు. ఇక్కడున్నటువంటి సూపర్డెంట్ సమాధానం చెప్పాలని వారు అన్నారు. అనంతరం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన సందర్భంగా మంత్రి కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. అందుకు స్పందించిన కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి వెంటనే ఈరోజు సాయంత్రం లోపు ఒక నేల వేతనం వేస్తాను రెండు రోజులు ఆగి మరో రెండు వేతనాలు చేస్తామని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కి కార్మికుల తరపున




సిఐటియు తరపున ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఫాతిమా చెన్నమ్మ, మహేష్, చెన్నయ్య, కిరణ్, వెంకటేశ్వరమ్మ సులోచన హరిప్రియ సునీత ఏ లక్ష్మీదేవి మంగమ్మ లీలావతి తోపాటు శానిటేషన్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు చేసిన బిసి రాజారెడ్డి.

## నందవరం చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు.

## ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి. -దుర్గాష్టమి సందర్భంగా మహాదుర్గ అలంకారంలో చౌడేశ్వరి మాత.





**ఆంధ్ర ప్రగతి నందవరం సెప్టెంబర్ 30:**జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 22వ తేదీ నుంచి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిల ఆహ్వానం మేరకు మంగళవారం బిసి రాజారెడ్డి నందవరం చేరుకొని చౌడేశ్వరిమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న బిసి రాజా రెడ్డికి పి.వి.కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక మండపంలో దుర్గాష్టమి సందర్భంగా మహాదుర్గ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బనగానపల్లె రూరల్ శ్రీ మంజునాథ రెడ్డి చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిసి రాజారెడ్డి శ్రీ మంజునాథ రెడ్డిలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి కుమార్ రెడ్డి అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. నందవరం చౌడేశ్వరి మాత ఆలయానికి ఎంతో పురాతన చరిత్ర ఉందని బిసి రాజారెడ్డి అన్నారు. నందన చక్రవర్తి కోరిక మేరకు కాశీ నుంచి సాక్ష్యం చెప్పేందుకు వచ్చి నందవరంలో కొలువై భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిందన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్న పి.వి. కుమార్ రెడ్డి సేవలను అభినందించారు.

# శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వాములకు పట్టువస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.





**ఆంధ్ర ప్రగతి కర్నూలు, సెప్టెంబర్, 30:**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తో తీర్థప్రసాదాలను అందజేశారు.



అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీని పాటిస్తూ, జోగుళాంబా సమేత శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..స్వామి, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బి.సుధాకర్ రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల రైతునగర్ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం.

**పండుగ పూట దారుణం**

**లారీ ,ఆటో డి.ఇద్దరు మృతి.**

**నలుగురికి తీవ్ర గాయాలు.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:**
నంద్యాల పట్టణం రైతునగర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా,నలుగురికి గాయాలైనట్టు సమాచారం.వివరాల్లోకి వెళితే నూనెపల్లి నుంచి చాకరాజు వేముల వెళ్తున్న ఆటోను అటు నుంచి వస్తున్న లారీ వేగంగా ఆటోను ఢీకొట్టడం జరిగింది .ఆటోలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఆటోలో ఇద్దరు మహిళలు నలుగురు పురుషులు ప్రయాణిస్తున్నారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడనీ తెలిసింది. సంఘటన నూనె పల్లె బ్రిడ్జ్ దిగిన తర్వాత భగత్ సింగ్ కాలనీ దగ్గర ఈ ప్రమాదం జరిగింది . లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఆటోను ఢీకొని అతివేగంగా నంద్యాల వైపు వచ్చి సాయిబాబా నగర్ దగ్గర ప్రజల మీదకు వేగంగా రావడం జరిగిందినీ ప్రజలు పేర్కొంటున్నారు. అక్కడ ఉన్న స్థానికులు లారీ డ్రైవర్ ని పట్టుకొని పోలీసులకు అప్పగించడం జరిగింది. బాధితులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు మృతిచెందినట్టు తెలిసింది.ఆసుపత్రిలో త్రీ టౌన్ సి ఐ కంబగిరి రాముడు బాధితులనుంచి వివరాలు సేకరిస్తున్నారు.

## జనసేన నాయకుల ఆధ్వర్యంలో

# ఘనంగా తాతిరెడ్డి మనీష్ రెడ్డి జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:**
నంద్యాల పట్టణంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ సీనియర్ న్యాయవాది మార్క్ ఫెడ్ డైరెక్టర్, తాతిరెడ్డి తులసి రెడ్డి తనయుడు యువ న్యాయవాది మనీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నాడు నంద్యాల జనసేన నాయకులు మరాచు గురు బాబు, దండు మురళి కృష్ణ , శనగల కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో తులసి రెడ్డి ఆఫీస్ నందు నంద్యాల జనసేన పార్టీ నాయకులు,అభిమానుల మధ్య కేక్ కట్ చేసిన యువ నాయకులు తాతిరెడ్డి మనీష్ రెడ్డి కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. నంద్యాలలో యువ న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ సొసైటీలో కుల,మత రాజకీయ పార్టీలకు అతీతంగా మనీష్ రెడ్డి స్నేహపూర్వకంగా మెలుగుతున్నారని న్యాయవాది వృత్తిలో మరియు రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మన మనీష్ రెడ్డి సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం తాతిరెడ్డి కుటుంబాని కే చెల్లిందని అటువంటి వారు రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీలో కూటమి ప్రభుత్వంలో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరాచు గురు బాబు, దండు మురళీ కృష్ణ, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు -డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం**





తిరుమల, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి.

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



**కర్నూలు సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**
దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో 7 మంది డిఎస్పీలు, 50 మంది సిఐ లు / ఆర్ ఐ లు, 59 మంది ఎస్సై లు / ఆర్ ఎస్సైలు , 95 మంది ఎఎస్సై / ఎఆర్ ఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు / ఎఆర్ హెడ్ కానిస్టేబుల్స్ , 200 మంది సివిల్ , ఎఆర్ కానిస్టేబుళ్ళు , 18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు , 90 మంది హెూంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు.బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బన్ని ఉత్సవం అనేది సంప్రదాయం, కర్రల సమరం కాదు, కర్రల సమరం అనేదే లేదు. అది అపోహ మాత్రమేనన్నారు. కర్రల సమరం, కర్రల సమరానికి సమాయత్తం అనే పదాలు మీడియాలో వాడకూడదని వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కొందరు సృష్టించినదే , జైత్రయాత్రలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం చేసే దానికి కర్రలతో వెళతారన్నారు. కొందరు వ్యక్తులు మనస్పర్ధలతో ఈవిధంగా కర్రలతో దాడులకు పాల్పడడం చేస్తున్నారన్నారు. అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నెరణికి , నెరణికి తాండ, కోత్తపేట గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లేటప్పుడు మా గ్రామానికి విగ్రహాన్ని తీసుకెళ్తే వర్షాలు పడి , పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో ఈవిధంగా చేస్తారన్నారు. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట, అరికెర, ఎల్లార్తి, గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని మరియు అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు.
దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాము. ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు.
బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## ఆగివున్న ఆటోను ఢీకొన్న లారీ

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

కర్నూలు **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** పత్తికొండలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ఆటోను లారీ ఢకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుగ్గలి మండలం ముకెల గ్రామానికి చెందిన భూమిక (26), నితిక (5) తల్లీకూతుళ్లు. వారిద్దరూ శిరీష (30)తో కలిసి పండుగ సరుకుల కోసం పత్తికొండకు వచ్చారు. పండుగ, సరుకులు తీసుకుని తమ గ్రామమైన ముక్కెళ్ల గ్రామానికి వెళ్లడానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గం మధ్యలో బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిలై ఆటోను ఢకొ?ట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వర్ష బాధితులకు సిపిఎం నేతల పరామర్శ

### అధికార పార్టీ నేతలు ఎక్కడంటూ విమర్శలు

కర్నూలు, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన బాధితులకు మేమున్నామంటూ ఆసరా కల్పించాల్సిన ఎంపి, ఎమ్మెల్యేలు ఎక్కడ అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నిలదీశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్ తో కలసి ఆదోని పట్టణంలోని డిఎస్పీ బంగ్లా ఏరియా లో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడారు. గత శనివారం అర్థ రాత్రి కురిసిన భారీ వర్షం కురవడంతో ఇళ్ల లో నీరుచేరి ఈ ప్రాంతంలో 15 కుటుంబాలు సర్వం కోల్పోయరన్నారు. వారిని ఆదుకోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుందన్నారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ. 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆదోని పట్టణం గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అతలాకుతులం అయ్యారని వర్షాలలో సర్వస్వం కోల్పోయి, వీధినపడి, సహాయం చేసే అధికారుల రాక కోసం ఎదురుచూపులు చూస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేసులు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సాయం అందించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించాలన్నారు. కూలి పనులు చేస్తే తప్ప పూట గడవని పేద కుటుంబాలు ఉన్న కొద్దిపాటి తిండి గింజలు కూడా భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయామని స్థానిక మహిళలు సిపిఎం నాయకత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ భారీ వర్షాలకు వీధిలైట్లు లేక రోడ్డు సౌకర్యం లేక కారు మబ్బుల్లో విష పురుగుల మధ్య జీవనం సాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని వారు తెలిపారు. అదే విధంగా గత వారం రోజుల నుండి త్రాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఆదోని సబ్ కలెక్టర్ , సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన పేద కుటుంబాలు అందరికీ ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, కనీస మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని వారు కోరారు.

## సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం
## మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు



అమరావతి **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ అరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.

# 5వ తేదీలోగా అభ్యర్థుల జాబితా

హైదరాబాద్ : **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**

స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోరాదని, ప్రతిష్టాత్మకంగా తీసుకుని మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్ధం చేయడంతోనే సరిపోదని వారిని గెలిపించే బాధ్యతనూ తీసుకోవాలని అన్నారు. మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో పిసిసి చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రులపై బాధ్యత పెట్టారు. ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు ఒక్కో జెడ్‌పిటిసి స్థానానికి ముగ్గురి పేర్లతో జాబితా సిద్ధం చేసి, అక్టోబర్ ఐదవ తేదీలోగా పిసిసి చీఫ్‌కు అందజేయాలని ఆ యన సూచించారు.తమిళనాడు తరహాలోనే తెలంగాణాలోనూ బిసి రిజర్వేషన్లు అమలవుతాయని బిసి నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని తమిళనాడులో ఇటీవల కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే తరహాలో రిజర్వేషన్లు అమలు అవుతాయని



పేర్కొన్నారు. మంత్రి పొన్నం నివాసంలో బిసి నేతల కీలక సమావేశం మంగళవారం జరిగింది. రిజర్వేషన్ల కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై వీరంతా చర్చించారు. అలాగే న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్ళాలో కూడా సమావేశంలో చర్చించారు. ఈ నెల 8న కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళు తున్నామని స్పష్టం చేశారు.

# పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

## ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు -గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు

అమరావతి **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని



విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు

వాషింగ్టన్ **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు
డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా




ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ ప్రక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# దుర్గమ్మగా వరంగల్ భద్రకాళి



వరంగల్, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**ఎ): వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని మహాదుర్గ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సింహవాహనంపై కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. భక్తులు భారీగా రావడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు.

------------

# దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

## వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

విజయవాడ, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

## 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం

అమరావతి **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

## నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు

## శాశ్వత పరిష్కారం చూపాలన్న సిపిఎం



విజయవాడ, **సెప్టెంబర్30 ఆంధ్రప్రగతి** కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహంతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.



# పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

● తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్!



రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్ ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్ ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్ చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్ ఉన్న ఈ వీడియో టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన చైల్డ్ హుడ్ ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్‌ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్‌కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్ చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు ఎక్కడ జరగనుందో తెలుసుకుందాం! భారత్- శ్రీలంక మ్యాచ్‌తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్ శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్‌తో మ్యాచ్ ఉండనుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాలు, రీసెంట్‌గా ఆసియా కప్‌లో కాంట్రవర్సీ నేపథ్యంలో అమ్మాయిల మ్యాచ్‌పై కూడా ఆసక్తి పెరిగింది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఆసియా కప్‌లో పాక్ ప్లేయర్లకు టీమ్ఇండియా ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వని నేపథ్యంలో అమ్మాయిలు కూడా ఇదే ఫాలో అవుతారా అనే ఆసక్తి పెరిగింది. లేదా షేక్‌హ్యాండ్ ఇస్తారా అనేది చూడాల్సి ఉండాలి. ఏదేమైనా రెండు వారాల వ్యవధిలో మూడు సార్లు పాక్‌తో మ్యాచ్ తర్వాత అమ్మాయిల మ్యాచ్ ఉండడంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్ లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు అతను ఏ రికార్డును సృష్టిస్తాడు ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.



# రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం

- టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెటైర్లు పేల్చాడు. తిలక్ వర్మ, భారత జట్టు అద్భుత ప్రదర్శన కంటే హరిస్ రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం సాధించిందని విమర్శలు గుప్పించాడు. ఇందుకు హరిస్ రౌఫ్‌కు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా కృతజ్ఞతలు కూడా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు వేసిన హరిస్ రౌఫ్ 50 పరుగులు సమర్పించుకున్నాడు. మిగతా బౌలర్లంతా కలిసి 100 పరుగులిస్తే అతనొక్కడే 50 పరుగులు ఇచ్చుకోవడం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. తిలక్ వర్మతో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'తిలక్ వర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కఠిన సమయంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని అతను చక్కగా రాణించాడు.మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హరిస్ రౌఫ్‌కు థ్యాంక్స్ చెప్పాలి. తిలక్ వర్మ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్స్ బాగా ఆడాడు. బంతిని గాల్లోకి లేపకుండా నేల మీదుగానే కొట్టి పరుగులు రాబట్టాడు. పిచ్‌కు తగ్గట్లుగా చాలా తెలివిగా బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా అతని షాట్ల ఎంపిక అద్భుతం. హరిస్ రౌఫ్ వేసిన ఆఖరి ఓవర్‌లో తిలక్ వర్మ కొట్టిన సిక్స్ అంత తేలిక కాదు. ఆ షాట్ ఆడటం చాలా కష్టం. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వారి వల్లే భారత్ ఈ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే ఆ తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాకిస్థాన్, శ్రీలంక జట్లకు ఉన్న తేడా ఇదే. శ్రీలంక బ్యాటర్లు భారత స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నారు. పాక్ బ్యాటర్లతో పోల్చితే వారి షాట్ల ఎంపిక కూడా బాగుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.



# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

● కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌కు చోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు.భారత్-ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా)యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్/నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రావెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టుయశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్,అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, నారయణ్ జగదీషన్, ప్రసిధ్ కృష్ణ

# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్‌గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్‌మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్‌మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ఫ్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్‌లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్‌లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటీబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్‌లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.



# ‘ఓజీ’ కోసం కలిసిన మెగా కుటుంబం..

# స్పెషల్ షోలో పండగ వాతావరణం



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన ‘ఓజీ’ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని మెగా కుటుంబం అంతా ఒక్కచోట చేరి సందడి చేసింది. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా, మెగా హీరోల రాకతో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖతో కలిసి హాజరయ్యారు. వారితో పాటు పవన్ కల్యాణ్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి దుర్గ తేజ్, పంజా వైష్ణవ్ తేజ్ కూడా సినిమా చూశారు. ముఖ్యంగా పవన్ కుమారుడు అకీరా నందన్, కుమార్తె ఆద్య కూడా తండ్రి సినిమాను కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సినిమా పూర్తయిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దర్శకుడు సుజీత్, సంగీత దర్శకుడు తమన్‌లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు నటులు అడివి శేష్, రాహుల్ రవీంద్రన్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ షోకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా చిరంజీవి, పవన్, రామ్ చరణ్ కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న దృశ్యాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇప్పటికే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటుండగా, ఇప్పుడు మెగా ఫ్యామిలీ సెలబ్రేషన్స్ సినిమాకు మరింత బజ్‌ను తీసుకొచ్చాయి.

# ‘ధన పిశాచి’గా సోనాక్షి సిన్హా...

## సుధీర్ బాబు ‘జటాధర’ నుంచి కొత్త సాంగ్ విడుదల





టాలీవుడ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ద్విభాషా చిత్రం ‘జటాధర’. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వంలో సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా దుర్గా పూజ పండుగను పురస్కరించుకుని, చిత్రబృందం సినిమా నుంచి ‘ధన పిశాచి’ అనే మరో కొత్త పాటను విడుదల చేసింది. ఈ పాట ప్రస్తుతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ధన పిశాచి పాటలో సోనాక్షి సిన్హా మునుపెన్నడూ చూడని ఉగ్రరూపంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె హావభావాలు, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో పాటకు కొత్త ఊపు తెచ్చారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ పాటకు సమీర కొప్పికర్ సంగీతం అందించగా, మధుబంతి బాగ్చి అద్భుతంగా ఆలపించారు. ఈ పాట ఒకరకమైన తాండవ గీతంలా ఉందని, దైవిక స్త్రీ శక్తిని ఆవిష్కరించిందని సంగీత దర్శకురాలు సమీర కొప్పికర్ తెలిపారు. “మేము ఊహించిన శక్తి, పవర్‌ను ఈ పాట ద్వారా అద్భుతంగా పలికించగలిగాను. ఈ అనుభవం ఎంతో సంతృప్తినిచ్చింది” అని ఆమె వివరించారు. ఇటీవలే ఈ సినిమా నుంచి ‘సోల్ ఆఫ్ జటాధర’ అనే మరో థీమ్ సాంగ్‌ను కూడా మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ‘ఓం నమః శివాయ’ మంత్రంతో సాగే ఆ గీతం సినిమాలోని ఆధ్యాత్మిక భావనను తెలియజేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాజీవ్ రాజ్ స్వరపరిచిన ఆ పాటకు కూడా మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇందిరా కృష్ణ, రవి ప్రకాశ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు ఉమేశ్ కేఆర్ బన్సల్, ప్రేరణ అరోరా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో నిర్మితమైన ‘జటధార’ సినిమాను నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



# ఫ్యాషన్ ఐకాన్ లా మారిపోయిన ఐశ్వర్య రాజేష్..

ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశం ఇవ్వడం లేదు అనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపించేవి. ముఖ్యంగా చాలామంది తెలుగు హీరోయిన్స్ తెలుగులో అవకాశాలు లేక పక్క భాషల వైపు మొగ్గు చూపి అక్కడ తమ సత్తా చాటి స్టార్ హీరోయిన్లుగా గుర్తింపు సంపాదించుకున్నారు కూడా.. అయితే ఇప్పుడు కాలం మారింది. ప్రేక్షకుల అభిరుచిలో మార్పులు వచ్చాయి. అందుకే కాలానికి తగ్గట్టుగా తెలుగు హీరోయిన్లు కూడా ట్రెండ్ ఫాలో అవుతూ.. తమను తాము ప్రూవ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య, కాకినాడ శ్రీదేవి, శివాని నాగారం ఇలా ఎంతోమంది కొత్త తెలుగు హీరోయిన్లు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి.. మొదటి సినిమాతోనే ఊహించని పాపులారిటీ అందుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఇప్పుడు మన తెలుగు హీరోయిన్ల టాలెంట్ ను గుర్తించి అటు దర్శక నిర్మాతలు కూడా ఇండస్ట్రీలో వారికి అవకాశాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా చైల్డ్ ఆర్టిస్ట్ గానే ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఒక తెలుగమ్మాయి.. తెలుగులో అవకాశాలు లేక కోలీవుడ్ కి వెళ్ళిపోయింది. అక్కడే సత్తా చాటి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. ఇప్పుడు మళ్లీ టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో బిజీ అవ్వాలనే ప్రయత్నం చేస్తోంది.. ఆమె ఎవరో కాదు ఐశ్వర్య రాజేష్. దివంగత హీరో రాజేష్ కూతురిగా, ప్రముఖ సీనియర్ నటీమణి శ్రీ లక్ష్మి మేనకోడలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఐశ్వర్య రాజేష్.. తెలుగులో రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్లో పలు సినిమాలు చేసిన ఈమె.. తెలుగులో రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో నటిగా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్ ఇలా పలు చిత్రాలలో నటించి.. ఈ ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ భార్యగా భాగ్యం పాత్ర పోషించి, మరింత పాపులారిటీ అందుకుంది.. ఈ ఒక్క సినిమా



# చేయని తప్పుకు నన్ను బలిచేశారు: హేమ కన్నీరు



బెంగళూరు రేవ్ పార్టీ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న నటి హేమ, విజయవాడ ఇంద్రకీలాద్రిపై భావోద్వేగానికి గురయ్యారు. కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. తాను చేయని తప్పునకు మీడియా తనను బలిపశువును చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గమ్మ సాక్షిగా తాను నిర్దోషినని స్పష్టం చేశారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అమ్మవారి దర్శనానికి వచ్చానని, అయితే ఈ ఏడాది పర్యటనకు ఒక ప్రత్యేకత ఉందని హేమ తెలిపారు. “గత ఏడాది నాపై మీరంతా వేసిన నీలాపనిందలను ఈ దుర్గమ్మే తుడిచిపెట్టింది. చేయని తప్పుకు మీరందరూ నన్ను బలిచేశారు. ఆ సమయంలో ప్రతిక్షణం అమ్మవారే నాకు అండగా నిలిచి, కొండంత ధైర్యాన్నిచ్చారు. ‘నేనున్నాను, నువ్వు ముందుకెళ్లు’ అని నన్ను బతికించారు” అంటూ ఆమె ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులను మర్చిపోలేనని అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు హేమ ఒక విజ్ఞప్తి చేశారు. “దయచేసి ఏదైనా వార్త ప్రచురించే ముందు నిజానిజాలు పూర్తిగా తెలుసుకోండి. ఈరోజు నేను గుడిలో ఉండి చెబుతున్నాను.. నేను ఆ తప్పు చేయలేదు” అని ఆమె మరోసారి స్పష్టం చేశారు.

# పుకార్లకు చెక్ పెట్టిన శోభిత...

## పెళ్లి తర్వాత కొత్త సినిమా ప్రకటన



నటుడు నాగచైతన్యతో వివాహం తర్వాత నటనకు దూరమయ్యారంటూ తనపై వస్తున్న వదంతులకు నటి శోభిత ధూళిపాళ ఒక్క ప్రకటనతో తెరదించారు. పెళ్లి తర్వాత కొంతకాలంగా సినిమాలకు విరామం తీసుకోవడంతో ఆమె కెరీర్‌పై రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. వాటన్నింటికీ చెక్ పెడుతూ, తాజాగా ఓ క్రేజీ తమిళ ప్రాజెక్టుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.గత కొంతకాలంగా శోభిత తన కెరీర్‌ను పక్కనపెట్టి, పూర్తిగా వైవాహిక జీవితంపైనే దృష్టి సారించారని ప్రచారం జరిగింది. నాగచైతన్యతో కలిసి అప్పుడప్పుడు కొన్ని ఫంక్షన్లలో కనిపిస్తున్నా, కొత్త సినిమాల ఊసు లేకపోవడంతో ఆమె ఇకపై నటించరనే వార్తలు బలపడ్డాయి. అంతేకాకుండా, ఆమె గర్భవతి అని, అందుకే బయటకు రావడం లేదని కూడా సోషల్ మీడియాలో కొన్ని కథనాలు వ్యాపించాయి.ఈ ఊహాగానాలన్నింటికీ ముగింపు పలుకుతూ, శోభిత ఓ భారీ చిత్రంలో నటించేందుకు అంగీకరించారు. విలక్షణ దర్శకుడిగా పేరుగాంచిన తమిళ డైరెక్టర్ పా. రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఈ చిత్రంలో హీరోగా దినేష్ నటిస్తుండగా, మరో ప్రముఖ నటుడు ఆర్య ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు.ఈ కొత్త ప్రాజెక్టుతో, పెళ్లి తర్వాత కూడా తన కెరీర్‌ను కొనసాగించాలనే విషయంలో శోభిత చాలా స్పష్టంగా ఉన్నారని అర్థమవుతోంది. దీనికి నాగచైతన్య నుంచి కూడా పూర్తి మద్దతు లభిస్తోందని వారి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. విభిన్నమైన కథలతో సినిమాలు తీసే పా. రంజిత్ చిత్రంలో శోభిత పాత్ర ఎలా ఉండనుందోనని ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అర్జున్ రెడ్డి వల్లే నాకీ గుర్తింపు: షాలిని పాండే

టాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన ‘అర్జున్ రెడ్డి’ చిత్రంతో షాలినీ పాండే కథానాయికగా అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ప్రశంసలు దక్కాయి. ఆ సినిమా తన కెరీర్‌ను ఏ విధంగా మలుపు తిప్పిందో, నటిగా తనపై ఎలాంటి ప్రభావం చూపిందో తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్నారు. ఆ సినిమా విజయం తనకు ఒత్తిడి కంటే ఎక్కువగా ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ఆమె స్పష్టం చేశారు.‘అర్జున్ రెడ్డి’ సినిమా అనుభవాల గురించి షాలినీ పాండే మాట్లాడుతూ, “ఆ సినిమా చేస్తున్నప్పుడు మేమంతా కొత్తవాళ్లం. అది మా అందరికీ దాదాపు మొదటి సినిమా. అందరం కలిసి ఒక మంచి సినిమా చేయాలనే తపనతో పనిచేశాం. సినిమా విడుదలై అంత పెద్ద విజయం సాధించిన తర్వాత, నాపై ఒత్తిడి పెరుగుతుందని చాలామంది అనుకున్నారు. కానీ నిజానికి నాకు నటిగా మంచి గుర్తింపు లభించిందనే భావన కలిగింది. నటి కావాలన్న నా కోరిక నెరవేరినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. ఆ సమయంలో ఒత్తిడిని ఎలా తీసుకోవాలో కూడా నాకు తెలియదు. ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సినిమాలు చేయాలని మాత్రమే అనుకున్నాను” అని వివరించారు.

